**Namasthe Telangana**

# నీటి పారుదలశాఖలో 143 ఏఈఈ పోస్టుల భర్తీ

- ఆర్థిక శాఖ గ్రీన్ సిగ్నల్

హైదరాబాద్, నమస్తేతెలంగాణ: రాష్ట్రంలో సర్కార్ కొలువుల భర్తీ కొనసాగుతున్నది. ఆయా ప్రభుత్వశాఖలలో ఉద్యోగ ఖాళీలను పూరించడానికి ప్రభుత్వం వెంటవెంటనే చర్యలు తీసుకుంటున్నది. తాజాగా నీటిపారుదల శాఖలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ల (ఏఈఈ) పోస్టులను భర్తీ చేయడానికి రాష్ట్ర ఆర్థిక శాఖ పచ్చజెండా ఊపింది. కోటి ఎకరాలకు సాగునీరందించాలన్న లక్ష్య సాధన వైపు వడివడిగా అడుగులు వేస్తున్న ప్రభుత్వం ఆ దిశలో అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నది. సాగునీటి ప్రాజెక్టులు, మిషన్ కాకతీయ పనులను భారీఎత్తున చేపట్టిన ప్రభుత్వం అందుకు అవసరమైన ఇంజినీరింగ్ యంత్రాంగాన్ని పటిష్ఠం చేస్తున్నది. ఇందులో భాగంగా నీటిపారుదల శాఖలో వెంటనే 143 అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లను నియమించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి కే రామకృష్ణారావు ఆదేశాలు జారీచేశారు. ఈ నియామకాలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని టీఎస్‌పీఎస్సీ కార్యదర్శికి ప్రభుత్వం సూచించింది.